మన చరిత్ర (10)

మగధరాజ్యపతనం, పర్వ్యన్, గ్రీక్ దండయాత్రలు

శిశునాగవంశపు మరణానంతరం మగధ రాజ్యానికి క్షీణదశ ప్రారంభమైంది. రాజ్యం లోపం ప్రబలింది. ప్రజాక్షోభదృష్టి నడలింది.

తండ్రినిమొదటనిర్బంధించి,సిమ్మటదండించి రాజ్యమేలినవాడుఅజాతశత్రువు. ఇతడు క్రీ॥ పూ॥ 462 లోమరణించాడు. అతర్వాతవచ్చిన నలుగురు రాజులు. ప్రతి ఒక్కరూ తమ తండ్రిని చంపి రాజ్యానికి వచ్చినవారే. ఇలా 58 సంవత్సరాలలో నలుగురు రాజుల పాలన అంతమైంది. అంతఃపుర కుట్రలు, హత్యలు సర్వసామాన్యమైనవి.

అజాతశత్రువు మరణానంతరం ఉదయభద్రుడు రాజైనాడు. ఇతడు రాజధాని గిరిపురం నుండి పాటలీపుత్రం మార్చాడు. తన తండ్రి వేసిన పునాదిపై పాటలీపుత్రాన్ని మహా నగరంగా వృద్ధి చేశాడు, ఇతని తర్వాత అనిరుద్ధుడు, ఆ పిమ్మట ముండ, ఆ తర్వాత నాగదశకుడు రాజులైనారు. నాగదశకుని పురాణాలు దర్శకుడు అని వర్ణించాయి. ఇతడు కోశాంబిని పరిపాలించిన ఉదయనుని సమకాలికుడు, భాసుడు రచించిన స్వప్నవాసవదత్తలో యీ ఉదయనుడు లేక వత్సరాజు కథానాయకుడు.

దర్శకునితో మొదలైన వంశం అంతమైంది. అతనినుండి శిశునాగుడు. రాజ్యాధికారాన్ని కైవశం చేసుకున్నాడు, యువరాజు, మహామంత్రి మంచి రాజకీయ కుట్రల స్థానానే, మంత్రులు, రాజులను చంపి అధికారాన్ని హస్తగతం చేసుకునే కుట్రలు మొదలైనవి. కుట్రలుఒకసారిసారంభమైతేఅంతెక్కడ? ఒక వంశానికి పరిమితం కావాలని నియమం ఏముంది? పతనావస్థకు పరిమితి ఎక్కడ?

అంతఃపుర కుట్రలు

శిశునాగుడు, తిరిగి రాజధానిని గిరిప్రజానికి మార్చాడు. ఇతనికి పాటలీపుత్రంలో అతని విరోధులు హెచ్చుగా ఉండి ఉంటారు. ఇతని కుమారుడు కాలాశోకుడు. పురాణాలు ఇతనిని కాకవర్ణుడు అని పిలిచాయి.

కాలాశోకుడు, అతని నేనాని మహాపద్మనాదునిచే హత్య చేయబడ్డాడు. దాంతో శిశునాగ వంశం అంతమైంది. నంద వంశం ప్రారంభమైంది.

మహాపద్మనందుడు, రాజు కావటానికి ముందు ఎంతో కష్టపడిరాడు. బౌద్ధ,జైన [illegible] పర్వ్యన్ పాలనలో ఉపఉపద్రవం [illegible] కొరుకు అడ్డదూపఏకగ్రీవంగా ఒక నిర్ణయం చెబుతున్నారు. నందుడు, అతి నీచమైన కుట్రల ద్వారా రాజ్యాధికారానికి వచ్చాడని. ఈ కథనాన్నింటినీ సమన్వయంచేస్తే ఇలా చెప్పవచ్చు.

ఇతడు, కాలాశోకునివద్ద మంత్రి, కుట్రలద్వారా సైన్యాధికారియైనాడు సేనానాయకుడు మహారాణికి ప్రియుడైనాడు. ఈ అవకాశాన్ని వినియోగించుకునికాలాశోకుని హత్యచేశాడు. ఈ హత్య తాను చేయలేదని, అతని పుత్రులే రాజ్యకాంక్షతో చేశారని ఆరోపించి కాలాశోకుని పదిమంది పుత్రులను చంపివేశాడు. కాలాశోకుని పట్టమహిషి తన ప్రియురాలుఅయినస్త్రీద్వారా,తనకు జన్మించిన పుత్రుని, తన తర్వాత రాజ్యాధిపతిగా ప్రకటించాడు.

పిమ్మట తన అధ్యున్నతికి కారణమైన, తన ప్రియురాలిని విషమిచ్చి చంపివేశాడు.

అత్యంత కీలకపుడైన ఈ నందరాజు సింహాసనాన్నిఅధిష్ఠించినతర్వాత, అతి క్రూరంగా పరిపాలించాడు. మిగిలిపున్న క్షత్రియులందరినీ సంహరించాడు. పురాణాలలో కొన్ని ఇతనిని అనరపరశరాముడివిగా వర్ణించాయి. మహాపద్మ అనేది ఇతని పేరుకు ఇతనికి ధనానికి మెండు, ధననందుడు అని కూడా పేరుపొందాడు.

ప్రతి వస్తువుమీదా ఇతడు పన్ను విధించాడు.తొట్టు అందమైనదెక్కడపూరాన్నుమొదలైనవస్తువులనుకూడా వదలలేదు ఇలా పేర్కొనిన ధనరాసులను దాచి పెట్టాలంటుకు ఐదు ప్రత్యేక స్థూపాలను కట్టాడని చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ వర్ణించాడు.

మహాపద్మనందుడు

ఇతనికి ఉగ్రసేనుడు అని కూడా పేరు వుంది. 20వేలగుర్రాలు, 20వేల పదాతిదళం, 2 లక్షల రథాలు 3 వేల ఏనుగులు ఇతని సమ్మెట్లు గ్రీకోచరిత్రకారులు వర్ణించారు ఈమహాసైన్యంతో ఇక్ష్వాకు, పాంచాల, కళింగ, అశ్మక, మైథిల, శౌరసేన, విదిశోత్తాది రాజులందరినీ ఓడించాడు

ఇతని వంశం ఉన్నతమైంది కాకపోయినా. అత్యంత హీనమైన అంతఃపుర కుట్రలద్వారా అధికారంలోకి వచ్చినా, క్షత్రియ వంశపుల నందరినీ సంహరించి నందున కాబోలు కొందరు పురాణ కర్తలు ఇతనిని బహుధా ప్రశంసించారు.

బలవంతుడిది రాజ్యమనేమాట రూఢి అంది అధికార లోభి వచ్చినమీదట ప్రతివాడూ సుక్షత్రియుడేఅంతమందుఎవైనాప్రాచీన పురాణకారులు ఇందుకు అంగీకరించాలి కి క్రించారు.అధికారంలో ఉన్నవారికి సద్గుణాలన్నీ సుగుణాలుగా వర్ణించే భజాజులు తయారైనారు. వారంతవర్గాల మన సత్యంలో వస్తున్న మార్పు కిదొక చిహ్నం.

రాక్షసుడైన నందుని ఈ మహాపద్మనందునికిలభించటంవిశేషం.ఇతని నహాయమే ఈవిజయానికంతా కారణం ఏకుటలద్వారా తాను అధికారంకి వచ్చాడో, తిరిగి అలాంటి కుటలద్వారానే ఈ మహాపద్మనందుడు ఇతని తొమ్మిది మంది సంతానం నశించారు వీరే నవనందులు.

నవనందులను నాశనంచేసి మగధరాజ్యాన్ని ఆక్రమించినవాడు మౌర్య చంద్రగుప్తుడు. ఇతను మౌర అను దాసీపుత్రుడు. మౌర మహాపద్మనందుని అనేకమంది భార్యలలో ఒకరు. చంద్రగుప్తుడు మంత్రి చాణుక్యుని సహాయంతో నవనందులను ఓడించిమౌర్య పరిపాలనను స్థాపించాడు అధికారంలోకి వచ్చిన తర్వాత యితడు జైనమతాన్ని అభిమానించాడు.

ఈ గ్రంథం అంతా విశాఖదత్తుడు అను కవిరచించిన ముద్రారాక్షసం ఆనుసంస్కృత నాటకంలో అనేకమైన మార్పులు, చేర్పులతో అభివర్ణితమైంది. మౌర్యచంద్రగుప్తుడు క్రీ.పూ. 3124 లో రాజైనాడు.

పర్వ్యన్ దండయాత్ర

మగధరాజ్యం ఈ విధంగా అంతఃపుర కుట్రలతో సతమత మౌతుండగా, సింధు, పంజాబ్ రాష్ట్రాలపైన పర్వ్యన్ దండయాత్ర జరిగింది.

పైరస్ అను పర్వ్యన్ చక్రవర్తి క్రీ॥పూ॥ 558 - 530 సంవత్సరాల మధ్య. మొదటి సారిగా దండయాత్రకు ఉపక్రమించాడు కాబూల్ మార్గమే యితనికి వశమైనట్లు కొందరు చరిత్రకారులు వ్రాయగా సింధు నదికి పశ్చిమాన ఉన్న పెక్కు భారతీయ పరిపాలకులు కూడా ఇతనికి కప్పం చెల్లించినట్లు మరి కొందరు వ్రాస్తున్నారు.

పైరస్ మనుమడైన దైరస్ వాయవ్య భారతంలో పెక్కు నగరాలను జయించినట్లు మాత్రం స్పష్టంగా ఉదాహరణలు లభిస్తున్నాయి. ఇతని పరిపాలనా కాలం (క్రీ. పూ. 522-486)

దరయస్ సామ్రాజ్యంలో భాగమైన సారవంతమైనది, ధనవంతమైనది, హిందూదేశమని, రాజస్థాన్‌లోని ఇసుక ఎడారివరకు ఇతని సామ్రాజ్యం విస్తరించిందని హెరోడొటస్ అను చరిత్రకారుని కథనం.

సింధు, పంజాబు రాష్ట్రాలలో హెచ్చు భాగం పర్వ్యన్ పాలనలో ఉపఉపద్రవం [illegible] పర్వ్యన్ ఉత్కృష్టులు, గ్రీస్‌పై జరిపిన దండయాత్రలో, హిందూదేశానికి చెందిన సైనికులు పాల్గొన్నారు. ఈ యుద్ధంలో పర్వ్యన్ సైన్యాలు ఓడిరోయి. గ్రీకు సైన్యాలు గెలిచాయి. పర్వన్ సైన్యంలోని భారతీయ సైనిక దళాలద్వారానే. భారత దేశాన్ని దాటటానికి సన్నాహాలు చేయసాగాయి.

జీలం నది తూర్పు ఒడ్డున (పౌరవ) పురుషోత్తముడు 30 వేల కాల్బలం, 4 వేల గుర్రాలు. 300 రథాలు, 200 ఏనుగులతో యుద్ధానికి సిద్ధంగా ఉన్నాడు. జీలంనది దాటడం అలెగ్జాండర్‌కు కష్టమైంది. చివరకు నదికి 18 మైళ్లఎగువన ప్రవాహ మధ్యంలో ఒక చిన్న దీవి ఉన్నచోట, అర్ధరాత్రివేళ, గ్రీక్ సేనలు నదివిదాటి. పురుషోత్తముని సేనలపై దాడి చేశాయి.

పోడు పోరంగా సాగింది. పురుషోత్తముని సేనలు అతిధైర్యంగా పోరాడాయి. గ్రీకు సేనలు చాలానష్టపడ్డాయి బహువిజయం సాధించాయి. కాని ఇది పేరుకు మాత్రమే విజయం, ఇక ముందుకుసాగే ఓపిక గ్రీక్ సేనలకు లేకపోయింది. మర్యాదగా తిరోగమించడం ఎలాగ అని ఆలోచించసాగాయి.

కనుకనే అలెగ్జాండర్ యుద్ధంలో గెలిచి కూడా, పురుషోత్తమునితోరాజీచేసుకున్నాడు అతని రాజ్యాన్ని తిరిగి యిచ్చివేశాడు. స్వదేశానికి ప్రయాణం కట్టాడు.

ఈ ప్రయాణమే అత్యంతకష్ట భూయిష్టంగా తయారైంది. గ్రీక్ సేనలుఓడిపోయి తిరోగమిస్తున్నట్లుగానే, త్రోవలోని ప్రతి రాజ్యమూ ఎక్కడ తెగ్గపడా భావించాయి, ప్రతి చోట దారుణమైన యుద్ధాలు జరిగాయి

శిబి, అగ్రశేణి మాళవ, క్షుద్రక తెగలు అడుగడుగా ప్రతిఘటించాయి. గ్రీకు సేనలకు లొంగి పోవటం ఇష్టంలేక 20వేల మంది స్త్రీ పురుషులు దాల బారికలుగల ఒకనగరంఅంతా తనను తానై అగ్నిజ్వాలలకు ఆహుతివినట్లు తర్కించారులు చెబుతున్నారు, జోహాను రూపములో జరిగిన ఇట్టి ఆత్మత్యాగ గాథలు రాజస్థాన్ చరిత్రలో ఆ పవిత్ర అనేకం కని పిస్తాయి.

అలెగ్జాండర్ సేనలు కొన్ని ముందుగానే కైదలు. బొలాన్ కనుమల గుండా విర్గమించాయి మరికొన్ని సేనలు సింధునదిని దిగువన కూడి ప్రాంతంలో నౌకలుఎక్కి అరేబియా సముద్రం ద్వారా స్వదేశం వెళ్ళిపోయాయి. ఈనౌకలను ముందు జాగ్రత్తకై అలెగ్జాండర్ రప్పించినట్లు తోస్తున్నది హడావిడితో ధూమార్గంద్వారా తిరోగమించి, క్రీ॥ పూ॥ 323 లో బాబిలోన్‌లో తన 33 వ ఏట అలెగ్జాండర్ మరణించాడు.

ప్రపంచ సామ్రాజ్య స్థాపనకై కలలు గన్న అలెగ్జాండర్ గాథ ఇలా ముగిసింది.

ఆ తర్వాత మరొక ఎదేళ్లకు వాయవ్య భారత దేశంలో నియమితులైన గ్రీకు పరిపాలకుల అధికారమూ అంతమైంది. వాయవ్య హిందూ స్థానమంతా మౌర్య చంద్రగుప్తుని హస్తగతమైంది.

గ్రీక్ దండయాత్రవల్ల కొన్ని పరోక్ష ఫలితాలు కలిగాయి, అలెగ్జాండర్‌తోపాటు గ్రీకు కళాకారులు, నాటకకర్తలు. తత్వవేత్తలు అనేకులు భారతదేశంవచ్చారు.పోతూ, అనేకమంది భారతీయ విద్యావేత్తలను అలెగ్జాండర్ స్వదేశానికి తీసుకువెళ్ళాడు. గ్రీక్ భారతీయ సంస్కృతీ ప్రసారంతులు జరిగాయి అనేక విషయాలను ఇచ్చి పుచ్చుకోసాగాయి. తక్షశిలా విద్యాకేంద్రంలో అర్థశాస్త్రాలాలాలం వరకు గ్రీక్ విద్యార్థులు నండితులు మిగిలిపోయారు. గ్రీస్ - భారత దేశాల మధ్య రాకపోకలు నాటి నుండి కొనసాగుతూనే ఉన్నాయి.

కాలగర్భంలో కలిసిపోయిన జేమ్స్‌బాండ్ : — సీన్‌కానరీ అభిప్రాయం

ఈరోజుల్లో జేమ్స్ బాండ్ గురించి, బాండ్ చిత్రాల గురించి, బహుశా, అతని కోడ్ నెంబరు 007 గురించి వినని వాళ్ళు చదవని వాళ్లు, చూడని వాళ్ళు ఎవ్వరూ వుండరు అంటే అతిశయోక్తి కాదేమో. చిన్నపిల్లవాడి దగ్గిరనుంచి మునిలివాళ్ళ వరకూ జేమ్స్ బాండ్ సినిమాలంటే చెవి కోసుకుంటారు. అసలు ఎవరీ జేమ్స్‌బాండ్? ఇతన్ని ప్రేక్షకులు ఎందుకు అంతగా ఆకాశానికి ఎత్తేస్తున్నారు? జేమ్స్‌బాండ్ నటించిన సినిమాలంటే ఎందుకు అంత పడిచస్తారు? ఈ ప్రశ్నలకు సమాధానం బహుశా ఏ క్షుద్రవాణ్ణి అడిగినా చెప్పగలడేమో.

జేమ్స్‌బాండ్ అభిమాన ప్రేక్షకులు యీ మధ్యనే ఒక పెద్ద దుర్వార్త విన్నారు. ఈ దుర్వార్త ఏమిటో తెలుసుకునేందుకు ముందుగా అసలు జేమ్స్‌బాండ్ ఎవరో ఏమిటో కథ కనుమీసు అంతా తెలుసుకుందాం.

జేమ్స్ బాండ్ సృష్టికర్త ఇయాన్ ఫ్లెమింగ్

అసలు జేమ్స్‌బాండ్ పాత్ర సృష్టికర్త ఇయాన్ ఫ్లెమింగ్. ఈయన ఓ రకమైన పైగా అసాధారణ పరిశోధక నవలలు వ్రాశాడు ఈ అన్ని నవలల్లో హీరో పేరు జేమ్స్ బాండ్. రచయిత బ్రిటిష్ దేశానికి చెందినవాడు. రచయిత జేమ్స్‌బాండ్‌ను ఒక భయంకరమైన వ్యక్తిగా, అత్యంత మేధావి, సాహసికుడుగా చిత్రించాడు. ఈ పుస్తకాల్ని ఆధారంగా తీసుకుని సినిమాలు ఎందుకు తీయకూడదు అన్నఆలోచనబ్రిటిష్‌చిత్రనిర్మాతలకు కలిగింది. ఇయాన్ ఫ్లెమింగ్ తన నవలల్లో వర్ణించిన జేమ్స్ బాండ్ లాంటి వ్యక్తి 'సంఘవ్యవస్థేణ ప్రారంభించాడు. వెగ్గా వెగ్గా రచయిత వర్ణనలకు సరిపడ్డ వ్యక్తి దొరికాడు. మంచి ఒడ్డు పొడుగు రెండు జుగ్గలపైన ఒంపులు, ఆజానుబాహువు అయిన వ్యక్తి లభించాడు. ఈయన పేరు సీన్ కానరీ. అంతే విషయం కాదు సీన్ కానరీ జేమ్స్‌బాండ్ అయిపోయాడు. ఈ సినిమాలలో జేమ్స్‌బాండ్‌గా నటించిన వ్యక్తి పేరు సీన్ కానరీ అన్న విషయం తెలియనివాళ్ళు కూడా వున్నారనుకోండి. అది వేరే విషయం. జేమ్స్‌బాండ్ పాత్రకూ సీన్ కానరీ మాట సిమాగాని, సీన్ కానరీని మాత్రం జేమ్స్ బాండ్ అనే పిలుస్తారు.

'డాక్టర్ నో' చిత్రంలో సీన్‌కానరీ జేమ్స్‌బాండ్‌గా చిత్రంలోకానికి పరిచయం అయ్యారు. ఆ తరువాత 'ఫ్రమ్ 007 విత్ లవ్', 'గోల్డ్‌ఫింగర్', 'థండర్‌బాల్', 'యుఆన్లీ లివ్ టైస్' చిత్రాలలో వరసగా నటించాడు. ప్రతి సినిమాలో జేమ్స్‌బాండ్ అతి శక్తుంగా వ్యవహరిస్తాడు, నిరాయుధులైన శత్రువుల్ని యిష్టే దంపేస్తాడు. పాసిస్టుగా, అసుర హింసకుడుగా నిలిస్తాడు, అడవాళ్ళ పట్ల ఎంతో బరిహీనత, మానసిక దౌర్బల్యం కనిపిస్తుంది. ఇతని శత్రువులు ఎప్పుడూ వివిధ రంగుకాకులు వాళ్ళే. కమ్యూనిస్టులో అయివుంటారు. అందుచేత జేమ్స్‌బాండ్ ఒక శాత్య హంకారిగా, కమ్యూనిస్టు వ్యతిరేకిగా కనిపిస్తాడు

మాస్కో ఫిల్మ్ స్టూడియోలో తయారవుతున్న 'రెడ్ టెంట్' చిత్రంలో రోయల్ అమండ్‌సెన్ అనే పాత్రను సీన్ కానరీ ధరిస్తున్నాడు. ఆ సందర్భంగా సీన్ కానరీ మాస్కో వచ్చాడు.

'రెడ్ టెంట్'లో సీన్ కానరీ

అమండ్‌సెన్ పాత్ర నటించడానికి నేను ఎంతో అదృష్టవంతుడిని. నిజానికి నా సినిమా జీవితంలో ఎంతో ముఖ్యమైనది అమండ్‌సెన్ ఒక హీరో. దక్షిణ ధృవం కనిపెట్టిన వ్యక్తి ఉత్తర ధృవంలో అడుగుపెట్టిన మొదటి వ్యక్తి. కొద్దిపాటి మనోనిగ్రహం అమిత మితభాషి, ఎవరి స్వభావి అని సీన్ కానరీ ఎంతో ఉద్వేగంగా తను నటించబోయే పాత్రగురించి వివరించాడు. 'క్రేస్ అర్ ఫ్లమింగ్ చిత్రాన్ని నిర్మించిన మైఖేల్ కలోతోడాన్ ఈచిత్రాన్నికూడా నిర్మిస్తున్నారు ఆ సందర్భంగా సీన్‌కానరీ మాస్కో వచ్చాడు. మాస్కో షెరిమెత్యేవో విమానాశ్రయంలో జనతోడాన్ మరికొందరు స్వాగతంచెప్పారు, ఆయన్ను జేమ్స్ బాండ్ గురించి ఏమీ అడగవద్దని నిర్మాత కలతోడాన్ మిగతావాళ్ళను హెచ్చరించారు,

అసలు జేమ్స్‌బాండ్ పాత్రగురించి ఒక్కమాటైనా మాట్లాడరుగదూ లేదని ఇటీవల రోమ్ నగరంలో జరిగిన ఒక పత్రికా విలేకర్ల సమావేశంలో సీన్ కానరీ ప్రకటించాడు విమానాశ్రయంలో అడుగుపెట్టిన సీన్ కానరీకి, సినిమాల్లో జేమ్స్ బాండ్‌కి ఎక్కడా పోలిక కనిపించలేదు. 49 సంవత్సరాల వయస్సుగల సీన్ కానరీ వదనం చాలా ప్రశాంతంగా, చిరు నవ్వులు చిందిస్తూ వుంది. సినిమాల్లో కనిపించే క్రూరత్వం, నిర్దాక్షిణ్యం, ప్రతి అయిదు నిముషాలకొకసారి మనుష్యుల్ని చంపటానికి సిద్ధపడటం అతనిలో కనిపించలేదు.

ఆ గడ 'పిలింస్ అండ్ ఫిల్మింగ్' అనే మాగజైన్ ఒక వ్యాసం రాస్తూ. జేమ్స్‌బాండ్ లేబుల్‌వున్న ఏ చిత్రాలికైనా మంచి మార్కెట్టు వుందని, జేమ్స్‌బాండ్ రివాల్వర్, జేమ్స్‌బాండ్ సూట్ కేసు, 007 వోడ్కా, 007 పైజామా సూట్, 007 బెల్ట్, ప్లాస్టిక్, కప్స్ అనేకం వచ్చాయని వ్రాసింది. ఇయాన్ ఫ్లెమింగ్ పుస్తకాలు మిలియన్ల కాపీల కొద్దీ అమ్ముడు పోయాయి. బాండ్ చిత్రాలకు వచ్చినంత ఆదాయం మరే చిత్రాలకు రాలేదు. అటువంటిది జేమ్స్‌బాండ్‌గా తెరమీద సీన్‌కానరీ నటించడంపే మరి ఎకాలికి ఎత్తెయ్యగా?

జేమ్స్ బాండ్ అంటే మోహం మొత్తింది

కాని సీన్ కానరీకి జేమ్స్‌బాండ్‌పై అభిప్రాయాలు మరోలా వున్నాయి. వాటి సారాంశం యిది '1. జేమ్స్ బాండ్ ఒక ప్రత్యేకమైన వ్యక్తి. 2. జేమ్స్‌బాండ్‌ను సీరియస్‌గా తీసుకోకూడదు (3) నేను జేమ్స్ బాండ్‌కు ఎంతోఋణపడి వున్నాను. (4) నాకు జేమ్స్‌బాండ్ అంటే మోహం మొత్తింది.

జేమ్స్‌బాండ్ సృష్టికర్త తయిన ఇయాన్ ఫ్లెమింగ్ రచనల్ని కూడా సీన్ కానరీ విమర్శించాడు. అయన రచనలో అన్ని నన్ని వేలూ చాలా గంభీరంగా వుంటాయి, అందుకని నేను బాండ్ సినిమాలో కాస్త హాస్యం చాలా ప్రవేశపెట్టాను అని సీన్ కానరీ పేర్కొన్నాడు

నిజానికి నేను జేమ్స్‌బాండ్‌కు ఎంతో ఋణపడి వున్నాను. నాకు యింతపేరు ప్రఖ్యాతులు రావడానికి కారణం ఆ జేమ్స్‌బాండే, కాని, ఆ స్తనమూ, కుస్తీలు పట్టడం, కాసేపు నేను తన్నుతుతినడం, ఎక్కువసేపు ఎదుటివాడ్ని దాచగొట్టటం, రివాల్వర్లతో ఆటలాడుకోవడం, ముద్దులు పెట్టుకోవడం, దూకడం, ఎగరడం, ఈదడం, పారడవడం, తన్నడం, కాదు డ్రైవింగ్‌లు, మష్టి ఘాతాలతో నాకు విసుగెత్తింది. మోహం మొత్తిపోయింది. నాకు ఈ పాత్ర అంటే రోత పుట్టింది. అని స్వయంగా సీన్ కానరీయే ఒప్పుకున్నాడు.

కాలగర్భంలో కలసిపోయిన బాండ్

బాండ్ గురించి వివరిస్తారిగా మీతో మాట్లాడుతున్నాను. బాండ్ లేడు, కాలగర్భంలో కలిసిపోయాడు. కనీసం నా వరకైనా కనాలగురించి మనం మాట్లాడటం మానేస్తే మంచిదని విమానాశ్రయంలో ఒకయన అడిగిన ప్రశ్నకు సీన్‌కానరీ సమాధానం యిచ్చాడు.

సీన్ కానరీ జేమ్స్‌బాండ్‌గా నటించనని ప్రకటించడం అభిమాన ప్రేక్షకులకానికి నిజానికి ఒక పెద్ద దుర్వార్తే.

అయినా యింకా జేమ్స్‌బాండ్ సినిమాలు వస్తూనేవున్నాయి. ఇయాన్ ఫ్లెమింగ్ నవలల్లో ఒకటైన 'ఆన్ హెర్ మెజెస్టీస్ సీక్రెట్ సర్వీస్, హిజ్ మెజిస్టీస్ సీక్రెట్ ఏజెంట్ 007"గా నిర్మాణం పూర్తి అయింది. దీంట్లో జేమ్స్ బాండ్ సీన్‌కానరీకాదు. ఆస్ట్రేలియాకు చెందిన జార్జి లిజెన్బీ. ఈయన యీ ఒక్క సినిమాలో నటించి, నిర్మాతలకు చేతులెత్తి దండం పెట్టేశాడు. వినుగెత్తిపోయింది, నటించను పొమ్మన్నాడు. నిర్మాతలు విసుకారిపోయారు.

ఏదేమైనా, జేమ్స్‌బాండ్‌కున్న పేరు ప్రఖ్యాతులు అంతకంతకూ అడుగంటిపోతున్నాయి. బాండ్‌ను తెరమీద సృష్టించిన సీన్‌కానరీయే బాండ్‌ను అసహ్యించుకున్నాడు. ఇక జేమ్స్‌బాండ్ కాలగర్భంలో కలిసిపోయాడనే అనుకోవచ్చు.

ఏరిన ముత్యాలు

చిన్న చిన్న వనులనుంచి పెద్ద పెద్ద వనులు పూర్తి అవుతాయి. కాబట్టి చిన్న వనులను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దు.

— లెనిన్

* * *

విముక్తి హక్కు

ఏ ప్రజలైనా, ఏ దేశంవారైనా తమకు నచ్చని అప్పటి ప్రభుత్వాలపై తిరుగుబాటుచేసి, వాటిని పడగొట్టడానికి, ఆ స్థానంలో తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పరచుకోడానికి ఆ ప్రజలకు అలాంటి శక్తి. అలాంటి హక్కుపుంది అది చాలా అమూల్యమైన పవిత్రమైన హక్కు. అది యావత్ప్రపంచాన్నీ విముక్తి చేసే హక్కు అని మనం విశ్వసిస్తున్నాం. ఆశిస్తున్నాం.

— అబ్రహాం లింకన్

* * *

త్రాగుడు నిశ్వసించి కృషిచేసే అదర్శాలకి ప్రమాదం ఎచ్చిపెట్టుడు నిశాయితీపరులు ప్రతిఘటిస్తారు. వీరులు పోరాడుతారు, బలహీనులు చిగరాడిపోతారు

— జూలియస్ ఫ్యూజిక్

* * *

ఎంత భయంకర హింసా కాండను ప్రయోగించినా మానవ జీవితం అక్షయమైనదే. ఒకమూల ధ్వంసమైతే వందదోడ్లనుంచి పుట్టి పెరుగుతుంది.

—ఫ్యూజిక్

* * *

వీరుడు పిల్లలను కనవచ్చు. పెంచి పెద్ద చేయవచ్చు. దృఢ శరీరులుగా చేయవచ్చు. అయితే, వాళ్లు మీ వళ్లు అనుకోవద్దు. పిల్లలు కొత్తగా పిలవబడిన లక్ష్యమూలు. వాళ్లు మీ లోంచి పుట్టుకరాలేదు. ఈ లోకంలో వాళ్ల ఏకైకానికి మీరు నిమిత్తమాత్రులైన ద్వారాలు మాత్రమే. వాళ్లకు మీ ప్రేమ, పెంపకం కావాలి. వాటిని యివ్వండి. అంతేకాని, మీ ఆశయాలు, ఉద్దేశాలు, పద్ధతులు వాళ్లకు నమ్మకండి. వాళ్లు మీకు చూపలేని భవిష్యత్తు. బ్రతకవలసిన రేపటి పౌరులు. మీ పాత భావాలు నూరిపోసి రేపటికి పనికిరానివాళ్లను చేయకండి.

— ఖలీల్ జిబ్రాన్

* * *

ప్రభుత్వ యంత్రంలో ఏ ఒక్క వ్యక్తికి అన్యాయం జరిగినా అది అందరికీ జరిగినట్లే. అట్లాగే ప్రభుత్వంలో యే ఒక్కవ్యక్తి దురాశతో అధర్మంగా లాభాలు సంపాదించినా అది ప్రభుత్వం మొత్తానికే తీరని కళంకం.

—ఎమ్. ఎస్. ఆణే

గమనిక

జూలై 4, 5 తేదీలలో హైదరాబాదులో జరిగిన అద్యుదయ సాహిత్య సదస్సుపై శ్రీ తుమ్మల వెంకటరామయ్య గారి వ్యాసం విశాలాంధ్ర సోమవారం సంచికలో వెలువడుతుంది. — సం॥

చిన్న కథ

మానూ మాకులు కారు!

— చందు సుబ్బారావు

ఆ రోజు రోహిణి కార్తె.

అయినా కొండరాళ్ళు కొట్టకుండా పగలటంలేదు. పగలల్లా రాళ్ళు కొట్టి, నళ్ళు మక్కలయి పోయింది. చెమటంతా కారిపోయింది.

ఎన్నాళ్ళు కొట్టినా ఈ మొగ్గలాపురం కొండ తరిగిపోదు. బండరాళ్ళలా పనిచేసే కూలోళ్ళ చెమట 'చుట్టుగుంట' ల్లోకి కాలవలై కదిలి పోతుంటుంది. సాయంత్రానికి కూలోడి కంటికి 'కొండ' పెరిగిపోయినట్లుంటుంది. నిట్టూర్పు సుత్తి నేలకేసి కొట్టి మెత్తి శేసి వెళ్ళాడు కోటిగాడు.

"దొరా, ఈ పూట కూలబ్బులు" తుండు చంకలో పెట్టి చేతిలో చెయ్యిపెట్టి నసిగాడు.

"లేవురా ఇయ్యాల, రేపు సూద్దాంలేరో" అని మూడు మూటలు చేతులో పెట్టాడు మూటకట్టుకుని, నీళ్ళు నములుకుని, పళ్ళు కొడుక్కుని ఇంటికేసి బయలుదేరాడు కోటిగాడు.

దారిలో నమిలిన నీళ్లు గుటక పడక ముప్పిసాలిటీ నీళ్లు అరువు తెచ్చుకున్నాడు. కొండదాటి కస్తూరిబాయి పేటకేసి నడిచాడు.

పొద్దుగూకుతూంది. వీధులు డాకిలింగ్, వెల్లడంలో ముస్తాబవుతున్నాయి మెడల్లో పుష్కరిణీకాంతి మూయిద స్వరం తాలూకు ఏకనీళ్ళు పుచ్చుకుంటోంది.

ఓ మేడలో ఓ దేవత తెల్లని మల్లెపూల దండ నాజూగ్గా జడలో గుచ్చుకుని నాదుడి పక్క కుర్చీచెయ్యిమీద కూర్చుని మీద కూరిగింది "

కోటిగాడు కొండడపున్‌లోని పూరి గుడారంలోకి ప్రవేశించాడు. చెప్పుల్లో విసురుగా గుమ్మంలోకినెట్టాడు - కుండల్ చెంబుముంచి నీళ్ళలేవని చూచి భగ్గున మండిపడ్డాడు.

"దీని నిన్నగొయ్య సుక్క నీరుండదు. మునిసిపాల్టీ కదువంతా ఈ కొండలోనే తగలడ్డది. ఏవేయ్ కనికీ, ఏడవచ్చా. కుండల నీటిసుక్కలేదు. తీర్లేదా, యేట్ తేటానికి."

"అహా - దొరోయి దూటినుంచి దిగిండని సూళ్ళ. ఆఫీసులుంగా రొచ్చేకాలానికి అరవయ్యారూ సిద్ధంచెయ్యటానికి తెల్లేసుకుని ఇంటో కూసుండానుకుంటున్నావా?"

విరిరిస్తూ బయట కొచ్చింది కనకం చెంబు తీసుకుని.

"ఆట్టే వాగమాక, ఏ పుద్దోగమెలగ బెట్టావేంటి? బోడి రెండిళ్ళు తుడిసొచ్చి అన సోలాలు పడుకుండవ్?"

"కుట్లూ - "నాకనీసించి కనకం.

"...నేనే బానరోపాలు పడుతాను. నివ్వే పోతున్నావ్ వచ్చింపగ్గమ్మండీ - మూడు బాళ్ళకొట్టొచ్చి కవేదాపి నొప్పుండతావేటి."

"మంతరసాని కబర్లడతే మాదర్సేదా. నోటికొచ్చినట్టల్లా కూత్తస్నట్."

చెంబు తీసుకుని, తుండుపక్కిమంచం మీదకు గిరాటేసి, చెట్టుపాదుమీద రాయిసేసి వెళుతూ అన్నాడు. కనకం అందుకుంది...

"ఆ... కుయ్యటానికి నాకు బలపెక్కిం దయ్యా. నివ్వెట్టే జాడుతిసి - రంగులు పూసుకుని రంగేసాని నాట్యమాడతన్నా - పగలుపడ్డా నా కదేసి... సూట్టుంలా..." మూతి విరిచి లోపలికెళ్ళింది కనకం. వచ్చి చెంబు ఇనిరి నేల మీద వదేసి తుక్కిమంతంలో కూలబడ్డాడు కోటిగాడు. క్రింద బడ్డ చెంబు రాతి ముక్కకు తగిలి 'బంగు'మని కనకం చెవుల్లో బడ్డది.

"అదేం పొయ్యేకాలమీ మణిసికి నెంబులు వగలడతన్నాడు. వచ్చిం దగ్గట్నుంచి చీకటి! అయోమయం! అలగా బ్రతుకులు! నీళ్ళకు చెప్పినా అర్థంకాదు. అందుకనే చెప్పటంలేదు వాళ్ళ నేవరు మార్చరులు? మార్చినా మారతాయన్నా, లేకిబుద్ధులూ - లేకి మనుషులూ - పైగా సుఖంగా బతికే వాణ్ణి బరకనీయ - ఎవరు నీళ్ళను బాగు చేయరులు...? అందుకనే ఊరుకున్నాం - "నిద్రపోయే టైగాణ్ణి కనకాన్నీ లేపకుండా..." అనుకుంటూ కొండదు...హురి వ్వని మేస్త్రీలు. మేడల్లోళ్ళు. మెడ్కుర్రీ లైట్ లోని మేనకలు, కుర్చీల చెయ్యిమీద కూర్చున్న నాజూకైన నాయకులు. వారి వారి నాధులు. నాదులు దగ్గిర నాణేలికి సేవలు చేసే నీళ్ళిం దులు. నీళ్ళిందుల రాణిందులూ - రాణిందుల బందులూ అంతా కలసి కోటిగాడిమీద, పెళ్ళాన్ని కొట్టినందుకు 'న్యూసెన్స్' కేసు పెట్టాలి. ఏకగ్రీవంగాతీర్మానించి ఎవరి వారిగదుల్లోకి వెళ్ళి, ఎయిర్ కండిషన్ అన్‌చేసి, కాంతిని కానంత తగ్గించేసి, కాంతల రంగుల మూటలను 'కిస్'చేసి, అక్కున చేర్చుకుని 'అరంగుగాం' మంచంగల హంస తూలికలమీద కొరిగి పొయ్యాడు. అందరూ. పైన చెప్పిన కొండరే వీరు. కాని... చెప్పవలసిం దింకా కొంతుంది. రాత్రి సగం దాటింది.

కొండ పక్కన ఏనుగులా నిద్రపోతోంది బానాకాలపు మేఘంలాగుంది. కుక్కిమంతం లోని కోటి మనుస్సు.

అది చెట్టులా గాలి కక్కుడుపడుతుంది. మొద్దులా కత్తికి తెగుతుంది. అంతేగా!

పేడికి పంచుల కన